శివాలితండాలో శీత్లాభవానీ పండుగ

అక్కన్నపేట: పెద్దతండాలో శీత్లా భవానీ పూజలో పాల్గొన్న తండావాసులు

మద్దూరు(ధూళిమిట్ట), జూలై16: ధూళిమిట్ట మండలం బెక్కల్ శివాలితండాలో శీత్లా భవానీ పండుగను గిరిజనులు మంగళవారం ఘనంగా జరుపుకొన్నారు. ప్రతి ఏటా ఆషాఢ మాసంలో ఈ పండుగను గిరిజనులు భక్తిశ్రద్ధలతో జరుపుకొంటారు. తండా పాలిమేర వద్ద గిరిజనుల ఆరాధ్య దేవతలు ఏడుగురిని ప్రతిష్ఠించి, ప్రత్యేక పూజలు చేశారు. డప్పుచప్పుళ్లతో మహిళలు, యువతులు తమ సాంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలు చేసుకుంటూ ఊరేగింపుగా వెళ్లి దేవతలకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు లకావత్ దేవేందర్‌నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో తండా పెద్ద లకావత్ హరిలాల్‌నాయక్, మాజీ సర్పంచ్ లకావత్ యాదగిరినాయక్, మాజీ ఎంపీటీసీ భీక్యానాయక్, కిషన్‌నాయక్, రుప్లానాయక్, హరిసింగ్‌నాయక్, రెడ్యానాయక్ పాల్గొన్నారు.

బోడతండాలో ...

హుస్నాబాద్‌రూరల్, జూలై 16: మండలంలోని వంగరామయ్యపల్లి గ్రామ పరిధిలోని బోడతండాలో గిరిజనుల ఆరాధ్య దైవమైన శీత్లాభవానీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డప్పు చప్పుళ్ల మధ్య గిరిజన మహిళలు భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు నెత్తిన పెట్టుకొని తండా శివారులో ప్రతిష్ఠించిన శీత్లాభవానీ విగ్రహాల వద్దకు వెళ్లి సమర్పించారు. అనంతరం అమ్మవారికి బలిచ్చిన జంతు పేగులపై నుంచి పశువులను దాటించారు.

అక్కన్నపేట మండలంలో...

అక్కన్నపేట, జూలై 16: మండలంలోని పెద్దతండా, కపూర్‌నాయక్‌తండా, బోదర్‌వాగుతండా, పూసల్‌తండా, తుక్కితండా, దేవుల తండా, మంజ్యానాయక్‌తండా, దూద్యానాయక్‌తండాల్లో శీత్లా భవానీ(దాటుడు పండగ) వేడుకలను నిర్వహించారు. ప్రతి ఏటా ఆషాఢమాసంలోని ప్రతి మంగళవారం గిరిజనులు ఈ వేడుకలను జరుపుకోవడం వారి ఆచార సంప్రదాయం. కార్యక్రమంలో ఆయా తండాల పెద్దలు, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చెత్తను వేరుచేసి ఇవ్వాలి

మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారాణి

సిద్దిపేట, జూలై 16: చెత్తను వేరుచేసి మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి సూచించారు. మంగళవారం సిద్దిపేట పట్టణంలోని ఏడో వార్డులో ఆమె పర్యటించారు. కాలనీలోని ప్రజలు చెత్తను వేరు చేసి ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మంగళ్‌కాలనీలో హనుమాన్ దేవాలయం అసంపూర్తిగా ఉన్న టైల్స్ పనిని పూర్తిచేయాలని స్థానికులు కోరారు. కాలనీలో యూజీడీ కనెక్షన్ పూర్తి కాలేదని తెలుపగా వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. పద్మశాలినగర్‌లో పద్మశాలి కమ్యూనిటీ భవన నిర్మాణం పూర్తి చేయాలని స్థానికులు కోరారు. వార్డులో శిథిలావస్థకు చేరిన గృహాలకు నోటీసులు జారీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సిద్దిపేట ఏడో వార్డులో స్థానికులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

పరిశుభ్రతతోనే రోగాలు దూరం

పబ్లిక్‌టాయిలెట్స్ ప్రాంతంలో బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

హుస్నాబాద్‌టౌన్, జూలై 16: పరిశుభ్రతతోనే రోగాలను తరిమికొట్టవచ్చని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. పరిశుభ్రతను పాటించండి రోగాలను తరిమికొట్టండంటూ మంగళవారం పట్టణంలోని 6వ వార్డులో ప్రజలకు అవగాహన కల్పించారు. పబ్లిక్‌టాయిలెట్స్ పరిసరాల్లోని చెత్తా చెదారాన్ని స్వయంగా తొలిగించి, ఆయా ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెత్తాచెదారం ఇంటిపరిసరాల్లోనే వేయడంతో అపరిశుభ్రతతో దోమలు తయారై వివిధ రకాల వ్యాధులు ప్రబలుతాయనే విషయాన్ని గుర్తించాలన్నారు. చెత్తను ఎట్టిపరిస్థితుల్లో మురుగుకాల్వలో వేయవద్దని, మున్సిపల్ వాహనాలకు మాత్రమే ఇవ్వాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్‌వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, కమిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు పున్న లావణ్య, పెరుక భాగ్యారెడ్డి, శానిటర్ ఇన్‌స్పెక్టర్ ఎల్లం, హరితహారం సూపర్‌వైజర్ శంకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ రవికుమార్, వార్డు అధికారి జలంధర్, మెప్మా ఆర్పీ రజిత, బేసిల్ ఫౌండేషన్ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ

మద్దూరు(ధూళిమిట్ట), జూలై16: మద్దూరు మండలంలోని గాగిళ్లాపూర్ గ్రామ శివారు నారదాసు గుడిసెలకు వెళ్లే మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ అయి నీరంతా వృథాగా పోతున్నది. దీంతో నారదాసు గుడిసెలకు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయింది. గ్రామస్తులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి తాగునీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. పైపులైన్ లీకేజీపై పలుమార్లు మిషన్ భగీరథ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టి లీకేజీని అరికట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

గాగిళ్లాపూర్‌లో పైపులైన్ లీకేజీతో వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

నిరుద్యోగులపై లాఠీచార్జి అమానుషం

సిద్దిపేటలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి

సిద్దిపేట, జూలై 16: గ్రూపు 2, గ్రూపు 3 పోస్టులు పెంచాలని, చదువుకునేందుకు వీలుగా డీఎస్సీ వాయిదా వేయాలని, చిక్కడపల్లి లైబ్రరీ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న నిరుద్యోగులపై పోలీసులు లాఠీచార్జి చేయడం అమానుషమని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి అన్నారు. మంగళవారం నిరుద్యోగులపై లాఠీచార్జికి నిరసనగా సిద్దిపేటలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు పయ్యావుల శ్యామ్‌తో కలిసి ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, లేనిపక్షంలో విద్యార్థి నిరుద్యోగులు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తారన్నారు. కార్యక్రమంలో చిన్నకోడూరు మండల అధ్యక్షుడు గుజ్జరాజు, నంగునూరు మండలాధ్యక్షుడు గోవిందారం రవి, సిద్దిపేట రూరల్ మండలం అధ్యక్షుడు బండి శ్రీకాంత్, పట్టణ సమన్వయకర్త రమేశ్, నాయకులు అరవింద్‌రెడ్డి, పెరిక మధు, భానుచందర్, కర్రోళ్ల సతీశ్, సతీశ్‌రెడ్డి, వేణుమాధవ్, లింగం, మైలారం వంశీ, సంపత్, పోతుల నరేశ్, పిట్ల రాకేశ్, శ్రవణ్‌గౌడ్, గోపి, ఆదర్శ్, నాగరాజ్ పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

మల్లన్న హుండీల లెక్కింపులో చోరీకి యత్నం

చేర్యాల, జూలై 16 : కొమురవెల్లి మల్లికార్జునస్వామి హుండీల లెక్కింపుల సందర్భంగా బంగారం చోరీ చేసేందుకు యత్నించిన ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. ఆలయంలోని 24 హుండీలను విప్పి లెక్కింపులు జరిపేందుకు ఆలయ ఈవో ఎ.బాలాజీ మంగళవారం అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ అధికారులు, సిబ్బంది, అర్చకులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, సిరిసిల్లకు చెందిన సేవా సమితి సభ్యులు హుండీల లెక్కింపులో నిమగ్నమయ్యారు.ఈ సందర్భంగా ఆయా హుండీల్లో వెలువడిన బంగారు,వెండి ఆభరణాలను నేరుగా తీసుకువచ్చి ఈవో, ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణ చేసే ప్రత్యేక టేబుల్ వద్ద ఉన్న ట్రేలలో సిబ్బంది భద్రపరుస్తారు.హుండీ లెక్కింపుల మొత్తం సీసీ కెమెరాల పర్యవేక్షణతో పాటు ఆలయం నుంచి ప్రత్యేకంగా వీడియో రికార్డు సైతం చేయిస్తారు. ఇంత బందోబస్తు మధ్య హుండీల లెక్కింపు కొనసాగుతున్న సమయంలో భక్తులు సమర్పించుకున్న సుమారు మూడున్నర తులాల బంగారు గొలుసు, మరో తులం బంగారు ఉంగరం లభ్యం కావడంతో వాటిని ఆలయ అధికారులు పర్యవేక్షణ చేసే ప్రదేశంలో ఉన్న ట్రేలలో భద్రపర్చారు. భోజన విరామ సమయం కావడంతో ఆలయ ఈవో లంచ్‌కు వెళ్లి వచ్చే సమయానికి బంగారు గొలుసు,ఉంగరం కనిపించకుండా పోయాయి. దీనిని గమనించిన ఆలయ ఈవో విద్యుత్ విభాగంలో విధులు నిర్వహించే ఆలయ

చెత్త బుట్టలో లభ్యమైన బంగారు గొలుసు

రెగ్యులర్ ఉద్యోగి హైమత్‌ను గదిలోకి తీసుకువెళ్లి గట్టిగా మందలించడంతో పాటు పోలీసులకు సమాచారం అందించడంతో కొమురవెల్లి ఎస్సై రాజాగౌడ్ హుటాహుటిన హుండీ లెక్కింపు వద్దకు చేరుకుని అనుమానం వచ్చిన ఉద్యోగులు, సిబ్బందిని సోదాలు నిర్వహించినప్పటికీ ఎవరి వద్ద ఏమీ లభించ లేదు. చెత్తను వేసే బుట్టలను పరిశీలించగా బంగారు గొలుసు లభ్యం కాగా బంగారు ఉంగరం మాత్రం కనిపించకుండా పోయింది. ఈ విషయమై ఆలయ ఈవో ఎ.బాలాజీ మాట్లాడుతూ చెత్త బుట్టలో బంగారు గొలుసు లభ్యమైందని, ఉంగరం విషయం తనకు తెలియదన్నారు. ఎస్సై రాజుగౌడ్‌ను వివరణ కోరగా ఈవో ఫిర్యాదు చేశారని, సీసీ కెమెరాలను పరిశీలించిన అనంతరం చోరీకి యత్నించిన వారిని తప్పక పట్టుకుంటామన్నారు.

అలసత్వం ప్రదర్శించిన అధికారులపై చర్యలు

ఏడుగురికి మెమోలు జారీ చేసిన ఎంపీడీవో

నంగునూరు, జూలై 16 : నంగునూరు మండల పరిషత్ కార్యాలయ అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించకుండా అలసత్వం ప్రదర్శిస్తున్నారని మంగళవారం నమస్తే తెలంగాణలో 'అధికారుల అలసత్వం' పేరుతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించే ఏడుగురు సిబ్బందికి ఎంపీడీవో వేణుగోపాల్ మెమోలు జారీ చేశారు. ఇందులో నలుగురు కంప్యూటర్ ఆపరేటర్లు, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, ఒక టైపిస్ట్ ఉన్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఆలస్యంగా వచ్చే అధికారులపై చర్యలు తీసుకోవడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సిద్దిపేట పట్టణాన్ని హరీశ్‌రావు తీర్చిదిద్దారు

సిద్దిపేట, జూలై 16: సిద్దిపేట పట్టణాన్ని క్రీడాక్షేత్రంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు తీర్చిదిద్దారని మున్సిపల్ చైర్ పర్సన్ కడవెర్గు మంజులా రాజనర్సు అన్నారు. మంగళవారం సిద్దిపేట ఫుట్‌బాల్ స్టేడియంలో తెలంగాణ సిద్దిపేట ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్- 17 బాలికల రాష్ట్రస్థాయి శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్దిపేట పట్టణాన్ని విద్య, క్రీడాక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారన్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అక్బర్ మాట్లాడుతూ జూలై 29 వరకు శిక్షణ శిబిరంలో 30 మంది క్రీడాకారులు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లికార్జున్, నాయకులు ధర్పల్లి శ్రీనివాస్, కోచ్ వినోద్ పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మున్సిపల్ చైర్ పర్సన్ మంజులా రాజనర్సు

వన మహోత్సవంలో భాగస్వాములు కావాలి

గజ్వేల్, జూలై 16: వన మహోత్సవంలో పట్టణవాసులు భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి కోరారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పట్టణ మహిళలకు పండ్ల, పూల మొక్కలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంట్లో పండ్ల మొక్కలు పెంచడంతో రాబోయే తరానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మొక్కలు పెంచడంతో ఆక్సిజన్ ఇవ్వడంతో పాటు పచ్చదనంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒకే రోజు లక్ష మొక్కలను పట్టణంలో నాటడంతో గజ్వేల్ హరితపట్టణంగా మారిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నర్సయ్య, వైస్ చైర్మన్ జకీయోద్దీన్, కౌన్సిలర్లు గోపాల్‌రెడ్డి, బాలమణి, భాగ్యలక్ష్మి, చందు, రహీం, శ్రీనివాస్, సమీర్ పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

ప్రతి కుటుంబానికి రుణమాఫీ వర్తింపజేయాలి

గజ్వేల్, జూలై 16: రేషన్‌కార్డు ప్రామాణికంగా కాకుండా ప్రతి రైతు కుటుంబానికి రూ.2లక్షల పంట రుణమాఫీని ప్రభుత్వం వర్తింపజేయాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండస్వామి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన రైతులతో కలిసి మాట్లాడారు. ఎలాంటి కొర్రీలు పెట్టకుండా ప్రభుత్వం రుణమాఫీ వర్తింపజేయాలని, లేకపోతే చాలా మంది రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రైతుల చంద్రయ్య, రామయ్య, నారాయణ, శ్రీహరి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎగొండస్వామి

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

బెజ్జంకి, జూలై 16: ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రూ.2 రుణమాఫీ వర్తింపజేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ లింగాల నిర్మల, ముఖ్యనాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేశారన్నారు. వరి ధాన్యానికి రూ. 500 బోనస్ ఇవ్వాలని, రైతులకు రైతు భరోసా అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ లింగాల నిర్మల, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వంగాల నరేశ్, సీనియర్ నాయకులు గుబిరే మల్లేశం, బండి రమేశ్, బొమ్మకంటి రామలింగారెడ్డి, బిగుల్ల మోహన్, దుర్గ సువర్ణన్, ఎల శేఖర్‌బాబు, బాబుమియా, కనగండ్ల శంకర్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

గజ్వేల్, జూలై 16: ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని డీఆర్డీఏ పీడీ జయదేవ్ అన్నారు. మంగళవారం గజ్వేల్‌లోని ఐవోసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఐదు మండలాలకు చెందిన ఏపీఎంలు, సీసీలు, వీవోఏలకు మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలకు పాడి గేదెలు, పౌల్ట్రీ మదర్‌యూనిట్, కోళ్ల పెంపకం, డెయిరీ పార్లర్, మొబైల్ ఫిష్ ఔట్‌లెట్, వ్యవసాయ పరికరాల అద్దె కేంద్రం, వ్యవసాయేతర కార్యక్రమాలైన బ్లిచింగ్, న్యూ ఎంటర్ ప్రైజెస్, ప్లాస్టిక్ వెస్ట్ మేనేజ్‌మెంట్, క్యాటిన్, సోలార్ పవర్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవడంతో కలిగే లాభాలను వివరించారు.

సెమిస్టర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు

సెమిస్టర్ ఫలితాలు విడుదల చేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్

సిద్దిపేట టౌన్,జూలై 16 : సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సెమిస్టర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్ తెలిపారు.సెమిస్టర్ ఒకటి,రెండు,మూడు,నాలుగు, ఐదు పరీక్షల ఫలితాలను మంగళవారం పరీక్షల నియంత్రణ అధికారి గోపాల సుదర్శనంతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ..గతంలో కంటే సెమిస్టర్ ఫలితాలు ఆశాజనకంగా వచ్చాయన్నారు.కేవలం పరీక్షలు జరిగిన 20 రోజుల్లోనే రాష్ట్రంలో ఉత్తమ ఫలితాలు అందించి కళాశాల నాణ్యతా ప్రమాణాలను మరో సారి చాటిందన్నారు.

కొమురవెల్లి ఆలయ హుండీల లెక్కింపు



ఆలయంలో నగదు లెక్కిస్తున్న సిబ్బంది, సేవా సమితి సభ్యులు

చేర్యాల, జూలై 16 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి హుండీలను మంగళవారం ఆలయంలో లెక్కింపులు జరిపారు.60 రోజుల్లో స్వామి వారి హుండీల ఆదాయం రూ.1,05,25,903 సమకూరింది.ఆలయ హుండీలను మహా మండపంలో ఆలయ ఈవో ఎ.బాలాజీ ఆధ్వర్యంలో నర్సాపూర్ ఆంజనేయస్వామి ఆలయ ఈవో శ్రీనివాస్ పర్యవేక్షణలో లెక్కింపులు జరిగాయి. ఆలయంలోని 24 హుండీలకు ఆలయ అర్చకులు,ఉద్యోగులు,తాత్కాలిక సిబ్బంది, రాజ న్న సిరిసిల్ల జిల్లాకు చెందిన శ్రీశివరామకృష్ణ భజన మండలి సేవా సమితి సభ్యులు 260 మందితో లెక్కింపులు జరిపారు.తాజా లెక్కింపులో రూ.1,05,25,903 నగదుతో పాటు 110 గ్రాముల మిశ్రమ బంగారం, 7కిలోల 700గ్రాముల మిశ్రమ వెండి, 11క్వింటాళ్ల బియ్యం, ఇతర దేశాల కరెన్సీ లభించింది.ఈ సందర్భంగా ఆలయంలో ఈవో విలేకరులతో మాట్లాడుతూ ఆలయంలోని 24 హుండీల ద్వారా లభించిన నగదును స్థానిక ఏపీజీవీబీలో జమ చేశామన్నారు. కొమురవెల్లి ఎస్సై రాజాగౌడ్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు వద్ద పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ ఏఈవోలు శ్రీనివాస్, బుద్ధి శ్రీనివాస్,ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, అర్చకులు,సిబ్బంది, ఒగ్గు పూజారులు, తాత్కాలిక సిబ్బంది పాల్గొన్నారు.

కల్లుకు బానిసై వ్యక్తి ఆత్మహత్య

దుబ్బాక,జూలై16 : కల్లుకు బానిసైన ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన భూంపల్లి పీఎస్ పరిధిలోజరిగింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను మంగళవారం భూంపల్లి పోలీసులు వెల్లడించారు. బొప్పాపూర్‌కు చెందిన వనం పరశురాములు (51) కల్లుకు బానిసై నిత్యం ఇంట్లో గొడవ పడుతుండేవాడు. ఈ నెల 13న రాత్రి కల్లుతాగి ఇంటికి వెళ్లి భార్య బుజ్జి, చిన్న కూతురు మంగతో గొడవ పడ్డాడు. ఈ విషయాన్ని అతడి భార్య బుజ్జి గ్రామ పెద్దల దృష్టికి తీసుకువెళ్లింది. పరశురాములకు కల్లు తాగవద్దని పంచాయతీ పెద్దలు నచ్చజెప్పారు. ఇక నుంచి సక్రమంగా ఉంటానని చెప్పిన పరశురాములు ఆరోజు రాత్రి ఇంటికి రాలేదు. అతడి కోసం కుటుంబీకులు వెతకడం ప్రారంభించారు. మంగళవారం గ్రామ శివారులో పల్లె ప్రకృతి వనం పక్కన గల చెట్టుకు ఉరివేసుకుని ఉన్న మృతదేహాన్ని పరశురాములుదిగా గుర్తించారు. మృతుడి భార్య బుజ్జి ఫిర్యాదు మేరకు భూంపల్లి పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

సద్గురు మధుసూదనాసాయి సేవలు అమోఘం

కొండపాక(కుకునూరుపల్లి), జూలై 16 : సద్గురు మధుసూదనా సాయి సేవలు అమోఘమని సినీ నటుడు సుమన్ అన్నారు. మంగళవారం కొండపాక మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి ప్రశాంతి నికేతనం మహిళా కళాశాలలో జరిగిన వనమహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల ఎదుగుదలకు సత్యసాయి కళాశాల కృషి మరువలేనిదన్నారు. విద్యార్థినులు చేసిన నృత్య ప్రదర్శనను అభినందించారు. అనంతరం సుమన్‌ను కళాశాల చైర్‌పర్సన్ పూర్ణిమాశంకర్, కార్యదర్శి శంకర్ సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ సునయన, డిప్యూటీ చైర్‌పర్సన్లు రేష్మ కుందర్, మానస, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా కళాశాలలో మాట్లాడుతున్న సినీ నటుడు సుమన్

గోదావరి జలాలతో చెరువులు, కుంటలు నింపాలి

మద్దూరు(ధూళిమిట్ట), జూలై 16: గోదావరి జలాలతో చెరువులు, కుంటలు నింపాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ధూళిమిట్ట మండల కేంద్రంలో గోదావరి జలాలతో చెరువు, కుంటలు నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, తహసీల్దార్ శ్యామ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్లు నింపి కాల్వల ద్వారా చెరువులు, కుంటలు నింపితే ధూళిమిట్ట మండల రైతులకు సాగు నీరందనుందన్నారు. వర్షాలు లేక వరి నార్లు ఎండిపోతున్నాయని, దీంతో రైతులు పంటలు పండించుకోలేని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రిజర్వాయర్లను గోదావరి జలాలతో నింపాలని, లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నాయకులు ప్రసాద్, ప్రభాకర్, మహేశ్, కిష్ట య్య, కనకయ్య, రాజేందర్, సంపత్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

'అమ్మమాట అంగన్‌వాడీ 'బాట'

కొమురవెల్లి, జూలై 16 : మండలంలోని గురువన్నపేట, గౌరాయపల్లి, కిష్టంపేటలో అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వడీ టీచర్లు, ఆశకార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గురువన్నపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

విరివిగా మొక్కలు నాటాలి

ములుగు, జూలై 16 : గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఉద్యాన వర్సిటీ వీసీ డాక్టర్ నీరజా ప్రభాకర్ అన్నారు. ములుగు మండం కొత్వాల్‌లో శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయ ఇన్‌స్ట్రక్షనల్ ఫార్మ్‌లో 'వన మహోత్సవం'లో భాగంగా ఏపీ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి డాక్టర్ ఎస్‌డీ శిఖామణితో కలిసి ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు అడవుల సంరక్షణ, మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ భగవాన్, వర్సిటీ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న ఉద్యాన వర్సిటీ వీసీ నీరాజా ప్రభాకర్, అధికారులు

ఎల్‌వోసీ అందజేత

బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేస్తున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

కొమురవెల్లి, జూలై 16: మండలంలోని గురువన్నపేటకు చెందిన దండు రమేశ్ సోదరి భర్త ఎల్లయ్య కిడ్నీకి సంబంధించిన వ్యాధితో హైదరాబాద్ నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ చేర్యాల మాజీ ఎమ్మెల్యే, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఆయన వెంటనే బాధిత వ్యక్తి వైద్యం కోసం అవసరమైన ఎల్‌వోసీ రూ.1,25,000 మంజూరు చేయించి అందజేశాడు. కార్యక్రమంలో అందే వీరేశం, బుడిగె భిక్షపతి గౌడ్ పాల్గొన్నారు.

శిశుమందిర్‌లో 'గోరింటాకు' వేడుకలు

హుస్నాబాద్, జూలై 16: హుస్నాబాద్ పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్‌లో ఆషాఢ మాసం సందర్భంగా నిర్వహించిన గోరింటాకు వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా జరిగాయి. విద్యార్థునీ విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి గోరింటాకు పెట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మోడువారుతున్న మొక్కజొన్న

మోడువారిన మొక్కజొన్నను చూపుతున్న రైతు రాయరం కిష్టయ్య

వర్గల్,జూలై16: వేలరూపాయల అప్పులు తెచ్చి రైతు విత్తనాలు వేశాడు. ఇప్పుడు కాలం ఆగమాగంచేయడంతో బిత్తరపోతున్నాడు. మండలంలోని సింగాయిపల్లికి చెందిన రైతు రాయరం కిష్ట